క్లుప్తంగా

ఘనంగా కోదండరామ స్వామి తిరునాళ్ల



సీతారాముల మూలవిగ్రహ మూర్తులు

పామూరు: మండలంలోని కంబాలదిన్నె గ్రామంలోని కోదండరామస్వామి తిరునాళ్ల రుత్వికుల వేదమంత్రాల నడుమ గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఆలయ అర్చకులు సీతా, రామ, లక్ష్మణ, హనుమంతుని మూల విగ్రహమూర్తులకు అభిషేకం నిర్వహించారు. అనంతరం సామూహిక కుంకుమపూజ నిర్వహించారు.

ఘనంగా నరసింహ స్వామి జయంతి

సింగరాయకొండ: పురాణ ప్రసిద్ధి చెందిన పాత సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో గురువారం జయంతి సందర్భంగా అభిషేక పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పామర్తి మాధవ రావు, ఈఓ పి. కృష్ణవేణి పాల్గొన్నారు.

నాడు-నేడు పూర్తి చేయండి

సింగరాయకొండ: మండలంలో నాడు-నేడు పథకం ఫేజ్-2 కింద మంజూరైన పాఠశాలల్లో పనులను జూన్ 12వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఎంఈఓ బి. శివన్నారాయణ అన్నారు. స్థానిక ఎంఇఓ కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ తాగునీరు, టాయ్‌లెట్స్‌ను పూర్తి చేయాలని సూచించారు. ఏఇ జగన్మోహనరావు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

బంగారు యంత్రానికి విరాళం

కందుకూరు అర్బన్: పట్టణంలోని అంకమ్మతల్లి దేవాలయం పునఃనిర్మాణంలో భాగంగా అమ్మవారి పాదాల చెంత బంగారు యంత్రం ప్రతిష్టకు గురువారం ముత్యాల నారాయణ రెడ్డి ధర్మపత్ని విజయలక్ష్మి, కుమారుడు అరుణ్‌కుమార్‌రెడ్డి రూ.5,116 నగదును కమిటీ సభ్యులకు అందజేశారు.

తమలపాకు తోటల పరిశీలన



ఆకుతోటలు పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

హనుమంతునిపాడు: గత మూడు రోజుల క్రితం కురిసిన గాలి, వానకు దెబ్బతిన్న తమల పాకులు తోటలను గురువారం అగ్రికల్చర్ అధికారులు పరిశీలించారు. నందనవనం చెరువు కింద బోరు బావుల కింద తమల పాకులు, చెరకు, అరటి తోలు సాగు చేశారు. తోటలు గాలి వానకు నేలకు ఒరిగాయి. నష్ట పరిహారం అంచనాలు తయారు చేస్తున్నట్లు వ్యవసాయ సహాకులు కాశయ్య తెలిపారు.

నేడు లబ్ధిదారులకు అవగాహన సమావేశం

టంగుటూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవర్ణంలో మంజూరైన గృహ నిర్మాణ లబ్ధిదారులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని తహసీల్దార్ సంజీవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పాల్గొంటారన్నారు.

అంగరంగ వైభవంగా ఆదిదేవుడి కల్యాణం

యద్దనపూడి: మండలంలోని పూనూరు గ్రామంలో వేంచేసి ఉన్న త్రిపుర సుందరి సమేత త్రిపురాంతకస్వామి, భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని గురువారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏడాది నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణం నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా అర్చకులు మూలంరాజ్ రాజ్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో ధ్వజారోహణం, సంప్రోక్షణ పూజలు, హోమాలు నిర్వహించారు. ఉదయం స్వామివారి మూలవిరాట్‌లకు సుప్రభాత సేవలు, పంచామృతాభిషేకాలు నిర్వహించి మూలవిరాట్‌లకు సువర్ణ, రత్న, నాగాభరణ అలంకారాలు, విశేష పూజలు చేశారు. సాయంత్రం 5 గంటలకు స్వామివార్ల కల్యాణ రాయబారం నిర్వహించి రాత్రి 7గంటలకు ఉత్సవమూర్తులను పసిడి, రజిత ఆభరణాలతో, పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ముమ్మారు గర్భగుడి ప్రదక్షిణ అనంతరం 8 గంటలకు నందివాహనంపై కొలువై ఉండగా అర్చకులు స్వామివారి ఉత్సవరులను ప్రత్యేకంగా అలంకరించిన కల్యాణ వేదికపై ప్రతిష్టించారు. కల్యాణ క్రతువును, శైవాగమ ప్రతిష్టాచార్యులు నాదెండ్ల విశ్వేశ్వర శర్మ, రామేశ్వర్ గురుకుల్ ఆధ్వర్యంలో కల్యాణ క్రతువును నిర్వహించారు. కల్యాణ ఉభయదాతలు దరువూరి వీరయ్య దంపతులు స్వామివారి కల్యాణానికి తలంబ్రాలు, కల్యాణ వస్త్రాలు సమర్పించారు.

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు



పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

పీసీపల్లి, (కనిగిరి రూరల్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పీసీపల్లి మండలంలోని తలకొండపాడు పంచాయతీలోని పాలేటీ పల్లి, ఎస్సీ కాలనీ, తదితర గ్రామాల్లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే బుర్రాకు విన్నమించగా, తక్షణ సమస్యల పరిష్కారానికి ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకే తెచ్చినట్లు తెలిపారు. ఆర్‌బీకే, హెల్త్ క్లినిక్ కేంద్రాల ఏర్పాటుతో ప్రజలకు, రైతులకు తక్షణ సేవలు అందుతున్నట్లు చెప్పారు.

నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నట్లు చెప్పారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిన్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బుర్రా ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. గడప గడప కు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి బుక్‌లెట్‌ను అందచేశారు. తొలుత ఎంపీటీసీ రమణమ్మ, బ్రహ్మయ్య, చెరుకూరి సతీష్ చౌదరి, రమేష్, కొండారెడ్డి, ఒకే రెడ్డి, మునగ రమణయ్య, నాగోలు శ్రీ కాంత్, మునగ ప్రసాద్, ఇరిగినేని వెంకటేశ్వర్లు, ఇనుగొంట్ల వెంకట్, తిరుపతయ్య లు ఎమ్మెల్యే బుర్రాకు స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ అత్యాల జఫన్య, జెడ్పీటీసీ లక్ష్మీ కాంతం రెడ్డి, కన్వీనర్లు జి. బొర్రారెడ్డి, శీలం సుదర్శన్, పెద్దయ్య, వై. దేవదాసు, మేకల మాల్యాద్రి, కె. బ్రహ్మారెడ్డి, ఎన్. వెంగళరెడ్డి పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం



మిర్చి రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే బుర్రా, ప్రకాష్ యాదవ్

కనిగిరి రూరల్: ప్రభుత్వం పేదలకు అండగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో గురువారం కనిగిరి, సీఎస్‌పురం, పీసీపల్లి, హెచ్‌ఎంపాడు మండలాలకు చెందిన 9 మంది లబ్ధిదారులకు రూ. 26.74 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర సహకార సమాఖ్య చైర్మన్ జి. ప్రకాష్ యాదవ్‌తో కలిసి పంపిణీ చేశారు. రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ జి. ప్రకాష్ యాదవ్, ఏపీ ఎంసీ సభ్యుడు డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, మాజీ డైరెక్టర్ దేవర వెంకటేశ్వర్లు, నాలీ యాదవ్, మాల్యాద్రి పాల్గొన్నారు.

పంట నష్టం నివేదికలకు చర్యలు

కనిగిరి రూరల్: అకాల వర్షం వల్ల పంట నష్టం చెందిన రైతులను ప్రభుత్వం ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పీసీపల్లి మండలంలోని తలకొండపాడు, పాలేటిపల్లి గ్రామాల్లో అకాల వర్షం కారణంగా తడిసిన మిర్చి పంటను ఆరబోసుకుంటున్న రైతులతో ఎమ్మెల్యే బుర్రా మాట్లాడారు. పంట నష్టం నివేదికలు సేకరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు

వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం



గుడ్లూరులో కల్యాణాన్ని తిలకిస్తున్న వేద పండితులు



జమ్ములపాలెంలో శాంతి కల్యాణం

గుడ్లూరు: మండలంలోని తెట్టుకొండపై వెలిసి యున్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో లక్ష్మీ నరసింహస్వామి జయంతి సందర్భంగా స్వామి కల్యాణం మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి కేశవాచార్యులు ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు ఉదయం చందనోత్సవం, ప్రత్యేక పూజలు, అభిషేకం, పూర్ణాహుతి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను పట్టు వస్త్రాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించి కల్యాణ మండపానికి తీసుకువచ్చారు. వేదపండితుల వేద మంత్రాల నడుమ స్వామి అమ్మవార్ల శాంతి కల్యాణాన్ని కన్నులపండుగగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

వైభవంగా లక్ష్మీ చెన్నకేశవస్వామి కల్యాణం

చిన్నగొల్లపల్లి, (హనుమంతునిపాడు): మండల పరిధి నల్లగండ్ల పంచాయతీ చిన్నగొల్లపల్లి నాగులేటి ఒడ్డున వెలసిన ప్రసిద్ధి గాంచిన లక్ష్మీచెన్నకేశవస్వామి కల్యాణ మహోత్సవం గురువారం నిర్వహించారు. వేద మంత్రాల నడుమ వైభవోపేతంగా జరిపించారు. 6, 7వ తేదీన పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త, కమిటీ సభ్యులు తెలిపారు.

కనిగిరి రూరల్: స్థానిక దేవాంగనగర్‌లోని కేటీఆర్ టెక్నో స్కూల్ ఆవరణలో గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో గురువారం నరసింహ స్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ శాశ్వత ధర్మ కర్త కుందురు తిరుపతిరెడ్డి దంపతులు, వాసవీ సత్రసముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, సాయి బాబాదేవస్థాన కమిటీ అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యం, వాగిచర్ల వెంకటేశ్వర్లు, ఉప్పాల నరసింహారావు, నున్నా కృష్ణా, ఈర్ల విజయరామ రాజు, బైరపు కృష్ణ పాల్గొన్నారు.

టంగుటూరు: జమ్ములపాలెంలో శ్రీ లక్ష్మీనృసింహ స్వామి జయంతి గురువారం వైభవంగా నిర్వహించారు. స్వామివారికి శాంతి కళ్యాణం గొట్టిముక్కల కృష్ణంరాజు రమాదేవితో నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు, భక్తుల సహాయ సహకారాలతో భారీ అన్న సంతర్పణ జరిగింది.



హనుమంతునిపాడు: కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు



కనిగిరి: ప్రత్యేక పూజల్లో కుందురు తిరుపతిరెడ్డి, దేవకి వెంకటేశ్వర్లు

వైభవంగా విగ్రహ ప్రతిష్టా మహోత్సవం



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి

గుడ్లూరు: మండలంలోని పరకొండపాడు పంచాయతీ పరిధిలోని వడ్లమూడివారిపాలెంలో అహోబిల లక్ష్మీనరసింహ స్వామి, దత్తాత్రేయ, గరుత్మంతుడు నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు గురువారం వైభవంగా జరిగాయి. వేద పండితుల ఆధ్వర్యంలో గణపతిపూజ, హోమం, పూర్ణాహుతి, ప్రత్యేక పూజలు అనంతరం విగ్రహాలను ప్రతిష్టించారు. కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి విగ్రహాల ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పులి రమేష్, సర్పంచ్ కొండయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ సూర్యనారాయణ, మాజీ సర్పంచ్‌లు బ్రహ్మయ్య, బసవయ్య పాల్గొన్నారు.

ఘనంగా పోలేరమ్మ పూజలు



పీసీపల్లి: పూజలు చేస్తున్న మహిళలు

పీసీపల్లి: మండల పరిధిలోని కమ్మవారిపల్లిలో పోలేరమ్మ, బంగారమ్మ, పోతురాజులకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహాలకు అభిషేకాలు, కలశ పూజలు చేశారు. ప్రతిష్ట కార్యక్రమాలను వీక్షించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు.

ముగ్గురు జూదరుల అరెస్ట్

పొన్నలూరు: మండలంలోని ఉప్పలదిన్నెలో పేకాట ఆడుతున్న ముగ్గురు జూదరులను స్థానిక పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్సై దాసరి రాజారావు తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న జూదరులను అదుపులోకి తీసుకొని వారి దగ్గర నుంచి రూ. 1210 నగదును స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్సై తెలిపారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కేసు

సింగరాయకొండ: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని ఎస్సై ఫిరోజ్‌ఫాతిమా హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం కౌన్సెలింగ్ ఇచ్చారు.10 మంది పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఏఎస్సై షేక్ మహబూబ్ బేగ్, సిబ్బంది పాల్గొన్నారు.

1022 పొగాకు బేళ్లు కొనుగోలు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో వేలం కేంద్రం అధికారి ఎస్. రామారావు నిర్వహించిన పొగాకు వేలంలో వ్యాపారులు 1022 పొగాకు బేళ్లు కొనుగోలు చేశారు. వేలం కేంద్రం పరిధిలోని కట్టావారిపాలెం, నర్సింగోలు గ్రామాలకు చెందిన రైతులు గురువారం 1095 పొగాకు బేళ్లు గురువారం వేలానికి పెట్టారు. 58 బేళ్లు తిరస్కరించారు. అత్యధిక ధర రూ. 200 పలకగా అత్యల్ప ధర రూ. 150, సరాసరి ధర రూ. 195.80 దక్కింది.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో గురువారం జరిగిన వేలంలో పొగాకు కనిష్ఠ ధర రూ. 162 వ్యాపారులు కొనుగోలు చేశారు. కారుమంచి గ్రామానికి చెందిన రైతులు 805 బేళ్ళను వేలాని తీసుకురాగా వాటిలో 778 కొనుగోలు జరిగాయి. 27 పొగాకు బేళ్లు తిరస్కరణ జరిగాయి. గరిష్ఠ ధర రూ. 200 కాగా, కనిష్ఠ ధర రూ. 162 పలకగా, సరాసరి రూ. 198. 12 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 21 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న శ్రీనివాసరావు



టంగుటూరులో అన్ని శాఖల అధికారులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

గృహాలకు సౌకర్యాలు కల్పించాలి

టంగుటూరు: జగనన్న కాలనీలో గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులకు సౌకర్యాలు కల్పించి నిర్మాణాలు వేగవంతం చేయాలని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి ఆశోక్‌బాబు సూచించారు. స్థానిక మండల పరిషత్, వెలుగు కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. చింతపల్లి హరిబాబు, పుట్టా వెంకట్రావు, వాకా బాలకృష్ణారెడ్డి, తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీఓ రత్నజ్యోతి, పీఆర్ డీఈ రాజారావు, ఈఓఆర్డీ నర్రా జగదీష్ బాబు పాల్గొన్నారు.

ఘన వ్యర్థాల నిర్వహణ కోసం చర్యలు



చెత్త కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీఓ నారాయణరెడ్డి

టంగుటూరు: ఘన వ్యర్థాల నిర్వహణ కోసం చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి జి.వి నారాయణరెడ్డి సూచించారు. టంగుటూరులోని తడి చెత్త, పొడి చేత్త కేంద్రాన్ని డీపీఓ నారాయణరెడ్డి గురువారం పరిశీలించారు. శానిటరీ ప్యాడ్లు, మాస్కులు లాంటివి వేరుగా సేకరించి ఇన్సెక్టర్ ద్వారా కాల్చాలని చేప్పారు. కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన యంత్రాలు పూర్తి స్థాయిలో వాడుకలోకి తీసుకురావాలన్నారు. ఘన వ్యర్థాలు దగ్గరలోని ప్లాస్టిక్ షెడ్డర్ ఉన్న కేంద్రాలకు పంపి వాటిని ప్రాసెసు చేసి అమ్మేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం వర్మీ తయారీ తొట్టెలను పరిశీలించారు. ఈఓఆర్డీ నర్రా జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ పెండింగ్ ఫైల్స్ పూర్తి చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

హనుమంతునిపాడు: రెవెన్యూ ఫైల్స్ వర్కు పెండింగ్ లేకుండా త్వరత గతిన పూర్తి చేయాలని తహసీల్దార్ ఎస్.హరిబాబు అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ స్పందన అర్జీలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్ దరఖాస్తులు, వివిధ రకాల ఫైల్స్, రీసర్వే నిర్వహణ పనులు పెంగింగ్ లేకుండా వేగవంతంగా నిర్వహించాలన్నారు. భూల రీసర్వే కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలన్నారు. భూమి కొలతలో ఎటువంటి తేడాలు రాకుండా సర్వే నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ లావణ్య, మండల సర్వేయర్ రమణయ్య, డీటీ కిషోర్‌రెడ్డి, వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రిలయన్స్ సంస్థ పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న సార్డ్స్ సంస్థ ప్రతినిధులు

హనుమంతునిపాడు: వేములపాడు, మహమ్మదాపురం, లింగంగుంట్ల గ్రామాల్లో రిలయన్స్ ఫౌండేషన్ సార్డ్స్ సంస్థ ఆధ్వరంలో రూ. 20 లక్షలతో ఏర్పాటు చేసిన డెవలప్‌మెంట్ పనులను సంస్థ టీం అధికారులు గురువారం పరిశీలించారు. చెక్ డ్యామ్‌లు, నీటి కుంటలు, వాటర్ ట్యాంక్ పైపులైన్లు, అజొల్లా యూనిట్లు పాడి రైతులకు ఇచ్చిన పశుగాస్ సాగు క్షేత్రాలు పరిశీలించారు.

సంస్థ అధికారులు అశుతోస్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శివానంద రైతులకు అవగాహన కల్పించారు. మేనేజర్ బాబురావు, చైర్మన్ రాజేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులపై సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న ఎంఈఓ

గుడ్లూరు: మండలంలోని 33 పాఠశాలల్లో రెండో దశలో జరుగుతున్న నాడు-నేడు పనులపై స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులకు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లకు గురువారం ఎంఈఓ చంద్రమౌళీర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలల్లో జరుగుతున్న పనులను ప్రధానోపాధ్యాయులు వేగవంతం చేసి జూన్‌లో పాఠశాలలు తెరిచే నాటికి పూర్తి చేయాలన్నారు. పనులను ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలన్నారు. ఇప్పటికే నగదు కూడా ఖాతాల్లో జమైందన్నారు. అలాగే త్వరలో ఎంఈఓ కార్యాలయానికి జగనన్న విద్యా కానుక కిట్లు వస్తాయని, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వాటిని తీసుకొని వెళ్లాలన్నారు. కార్యక్రమంలో నాడు-నేడు ఏఈ వేణుగోపాల్, సీఆర్పీలు సుభాని.వెంగళరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలి మృతి

వలేటివారిపాలెం: ఉపాధి హామీ పనికి వెళ్లి తిరిగి వస్తుండగా కూలి మృతి చెందాడు. ఈ సంఘటన నలదలపూరులో గురువారం జరిగింది. ఏపీఓ షమీర్ భాషా తెలిపిన వివరాల మేరకు..నలదలపూరు గ్రామానికి చెందిన కుంచాల కొండమ్మ ఉపాధి హామీ పనికి వెళ్లి తిరిగి వస్తుండగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎంపీడీఓ రఫీక్‌అహ్మద్ నలదలపూరు గ్రామానికి వెళ్లి సదరు కుటుంబసభ్యులను పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆర్థికసాయం అందేలా చూస్తామని తెలిపారు. ఈయన వెంట ఏపీఓ షమీర్‌బాషా, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.

స్తంభం పైనుంచి పడి గాయాలు

ఉలవపాడు: విద్యుత్ స్తంభంపై పనులు చేస్తూ జారి పడటంతో వ్యక్తికి గాయాలు అయ్యాయి. ఈ సంఘటన మండల పరిధిలోని మన్నేటికోటలో గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. మన్నేటికోటకు చెందిన చిమ్మిరి రవి స్తంభం పైకి ఎక్కి వైర్లు బిగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు జారి కింద పడ్డాడు. దీంతో తలకు గాయాలు కావడంతో ఉలవపాడు పీహెచ్‌సీ వైద్యశాలకు తరలించారు.